Regd No. H. 18

విడిప్రతి 0 30 పై.

శుక్రవారం 23-5-70

AWAIT
OPENING
★★★
Bombay Dyeing
Mills Show Room
AT NELLORE

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 20

23.5.70 శనివారంనుంచి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
7 Golden Men
Strike Again
కలర్ చిత్రం.

# శ్రీకాకుళం నక్సలైట్ దళంలో చీలికలు?

ఎంతవరకు నిజమో గాని అధికార వర్గాలద్వారా తెలుస్తున్న వర్తమానాన్నిబట్టి, పర్వతప్రాంతంలోనున్న నక్సలైటు నాయకులు, గిరిజనేతరులైన నాయకులు కార్యకర్తలపట్ల తమ అవిశ్వాసాన్ని తెలుపుతున్నారనీ, మీ మూలంగా మా ఉద్యమాన్ని పోలీసులు అణచగలుగుతున్నారని ఆరోపిస్తున్నట్లు తెలుస్తున్నది.


**మా హైదరాబాదు విలేఖరి**

శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న నక్సలైట్ దళంలోనే అసలు చీలికలు వచ్చాయని తెలుస్తున్నది. పోలీసులు సాయుధులై ఎంతబలాన్ని ప్రయోగించగలిగినా, ఉద్యమం బలహీన పడటానికి కారణం, ఉద్యమానికి ప్రజల సహాయం, లేక అందులో వారు ప్రత్యక్షంగా పాల్గొనడం జరగక పోవడమే ముఖ్యకారణమనీ, గిరిజనులనుకాని చుట్టుపట్లనున్న ప్రజలనుకాని సాయుధ పోరాటానికి, విప్లవానికి తగినవిధంగా తయారు చేయకుండానే, ఏజన్సీలో కార్యక్రమాన్ని ప్రారంభింపజేసి, నక్సలైట్ (కమ్యూనిస్టు- మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ) నాయకులు తమని మోసంచేశారనీ, ఇందువల్ల పోలీసు దాడులలో ఎందరో అనవసరంగా ఆహుతి అయ్యారనీ, ఈ వర్గం ఆరోపణ.

కాని ఈ విధంగా వాదించడం, లేక ప్రజలు విప్లవానికి ఆయత్తమయేవరకు విప్లవ కార్యక్రమం ప్రారంభించకూడదని చెప్పడమంటే క్యూబా విప్లవ నాయకుడు చెగ్వేరా మార్గాన్ని విడనాడడం, టి. నాగిరెడ్డి నాయకత్వాన విడ్బడిన విప్లవ కమ్యూనిస్టుపార్టీకి తమకు భేదంలేదని ఒప్పుకొనడమే అవుతుందని, మరొకవర్గం— వెంపటాపు సత్యనారాయణ నాయకత్వంక్రింద గలవారు- వాదిస్తున్నారని తెలుస్తున్నది. సత్యనారాయణ వర్గం బెంగాల్ నాయకులగు కాను సాన్యాల్, చారు మజుందార్ గార్లకు విశ్వాసపాత్రులైనవారు.

వెంపటాపు సత్యనారాయణ పాతపట్నం తాలూకా (శ్రీకాకుళం జిల్లా)లోని పర్వత ప్రాంతంలో ఉపాధ్యాయుడుగా పదిసంవత్సరాలుగావుండి, అక్కడిగిరిజనులకు నిస్వార్థంగా, కష్టనిష్ఠూరాలకోర్చి సేవచేసి, వారి ఆదరాభిమానాలను పొందిన వ్యక్తి. పర్వతేతర ప్రాంతాలకు చెందిన

—కొరవ 5 వ పేజీలో



వాకాటి వీరారెడ్డి సత్రం క్రొత్తభవనం

# మద్రాసులో వాకాటి వీరారెడ్డి సత్రానికి కొత్తభవనం : 2½ లక్షల ఖర్చు

## గవర్నరు శ్రీ గోపాలరెడ్డిగారిచే ప్రవేశోత్సవం

వాకాటి వీరారెడ్డి సత్రం మద్రాసులో నెలకొల్పబడి చాల సంవత్సరాలైంది. ఆ పాత భవనంలో, ఆ పాతబొడ్లో ఎదుగు బొదుగూలేకుండా ఆ పాత వాసనలలోనే పడివున్నది. అటువంటి సత్రానికి నవీన సౌకర్యాలతో ఒక మూడంతస్తుల క్రొత్త భవనాన్ని అందంగా ఆకర్షణీయంగా నిర్మించి మొన్న 14 వేది గవర్నరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిచేత ప్రవేశోత్సవం జరిపించారు- సత్రం కార్యదర్శి శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి. 2 లక్షల 40 వేల రూపాయలు ఖర్చయిన ఈ భవనంలో 18 కుటుంబాలవారు హాయిగా వుండే వసతివుంది. అంటే వంటగది, బాత్‌రూములతో సహా 18 భాగాలున్నాయన్నమాట. పాతభవనం అట్లానేవుంది; అందులో 19 గదులున్నాయి. పాత, కొత్త చేరితే పెద్దసత్రమే అవుతుంది. ఆంధ్ర ప్రభుత్వంకూడా ఏదైనా పెద్ద విరాళం ఇచ్చి, మద్రాసులోని ఇతర సత్రాలవలె ప్రసిద్ధం కావడానికి, వైద్యం నిమిత్తం మద్రాసుకు వచ్చేవారికి విశేషంగా ఉపకరించడానికి దోహదమివ్వటం అభిలషణీయం.

ఈ మూడంతస్తుల భవన నిర్మాణానికి విరాళాలకై శ్రీ లక్ష్మీనరసారెడ్డి ఒక విజ్ఞప్తిచేయగా, ఎనిమిదిమంది దాతలు ముందుకువచ్చి తలా పదివేల వంతున విరాళాలిచ్చారు; ఆ విధంగా 80 వేలు వచ్చింది. సత్రం నిధి 60 వేలు వున్నది. ఇంకో లక్ష రూపాయలు బ్యాంకిలో అప్పు తెచ్చి లక్ష్మీనరసారెడ్డిగారు ఈ పని పూర్తి చేశారు. దాతలిచ్చే విరాళాలతో, ఈసత్రం మీద వచ్చే ఆదాయంతో ఈ అప్పు తీర్చాలనేది వారి సంకల్పం. పదివేలు విరాళమిచ్చే దాత పేరు ఒక్కొ విభాగానికి పెట్టబడుతుంది. భవనానికి ప్రవేశోత్సవం జరిపిన శ్రీ గోపాలరెడ్డి, లక్ష్మీనరసారెడ్డిగారి ఈ కృషిని ఎంతగా ప్రశంసించారు. వారి కృషికి అభినందనసూచకంగా సత్రానికికాని, లేక లక్ష్మీనరసారెడ్డిగారు ఉచితమనుకునే ఇంకో సత్కార్యానికికాని ఖర్చుచేయుటకు వెయ్యిరూపాయల విరాళాన్ని శ్రీ గోపాలరెడ్డి ప్రకటించారు. తమిళనాడు విద్యా ఆరోగ్యమంత్రి శ్రీ వి. ఆర్. నెడుంచెళియన్ సభకు అధ్యక్షత వహించారు. ప్రముఖులైన సదస్యులతో నిండుగా జరిగింది కార్యక్రమం.

శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారి ఈ నిర్మాణ కృషిని అభినందిస్తూ; వీరారెడ్డి సత్రం ఇంకా పేరుపొందాలని, అభివృద్ధిచెందాలని ఆకాంక్షిస్తున్నాము.

—సం. ది.



వాకాటి వీరారెడ్డి సత్రం (మద్రాసు) పాత భవనం

**State Bank of India**
NELLORE TOWN BRANCH

Safe Deposit Locker Facility is
now again available.
Phone: 836.

# వారం వారం

దేశ త్రిమ్మరి

## మహానుభావులారా!

### నిదానించి, ఆలోచించి, ఒకదారికి వచ్చి, దేశాన్ని గట్టెక్కించండి; మహమ్మలను రక్షించండి!

లోక్‌సభలో మన కమ్యూనల్ గొడవ రక్తిగట్టింది. అది చాల స్వల్పమైన సమస్య. కాని, మన రాజకీయపక్షాలు గోరంతను కొండంతలు చేసినవి. పైగా అల్పబుద్ధులకు వినిపించేట్లుగా, మనల్ని హీనపరిచే వారికి – మనమంటే గిట్టనివారికి ఒక సాధనం చేతికి అందించేట్లుగా, రభస జరిగింది.

పార్లమెంట్ చర్చలో మనకు తెలిసిందేమంటే, అతి చిత్తశుద్ధితో విపరీతమైన ధోరణులను ఆయాపార్టీలవారు అవలంబించి దేశాన్ని అగతికి తెచ్చినారు. నిష్కలంకమైన వారిజీవనాన్ని, హేతువాదాన్ని, సంకల్పశుద్ధిని, మేము శంకించము. కాని, ఇరుకైన ఆచారుల వెంటబడి వీరుపోతే, దేశానికి మోక్షంలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలురెండు, భారతీయ జనసంఘ్ కలిసి నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌లో ఒక ఒప్పందానికి రావలెను. పాత పద్ధతులను వీరు విడువనిదే అట్టి ఒప్పందం కుదరదు.

పాకిస్తాన్ మైనారిటీలపట్ల అవలంబించిన విధానాన్ని అంతా కలిసి పూర్తిగా ఖండించవలెను. ఈదేశంలో మైనారిటీల రక్షణ తమ కర్తవ్యమని అందరు భావించవలెను.

ముస్లిం సమస్యపై కాంగ్రెస్‌పార్టీ అవలంబించిన విధానం విపరీతమని అధిక సంఖ్యాకులైన హిందువులు గ్రహించి, జనసంఘ్‌ను పెంచి, పోషించినారు. ఆ తర్వాత దేశంలో జరిగే రగడలు చూస్తూవుంటే, వారికేమీ తోచడంలేదు. హైందవ సంస్కృతిని భారత సంస్కృతిగా ఒప్పించి అందర్నీ అందులోకిచేర్చే జనసంఘ ప్రయత్నం ఫలించదు, మెచ్చదగినదికాదు.

పాశ్చాత్యులు, ప్రజాసోషలిస్ట్ పార్టీ అందర్నీ ఆధునికులుగా మార్చుకొందవలసిందని కోరింది. ఈ కోర్కెలో దానిపై చర్చ జరిగింది. హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు, పార్సీలు అందరు ఆధునిక యుగానికి చెందిన సంస్కార ప్రియత్వాన్ని, సెక్యులర్ – సైన్సులద్వారావచ్చే ప్రజ్ఞను – విజ్ఞానాన్ని అలవరచుకొని మానవధర్మం అనే గమ్యాన్ని చేరుకోవలెను. ఆధునికం గావడం అంటే అదీ తాత్పర్యం.

అజ్ఞానులకు–మూర్ఖులకు పనికివచ్చేవి కాంగ్రెస్‌పార్టీల, జనసంఘ్ బృందాల తత్వాలు. వారి జాతీయవాదంలో మచ్చలేదు. కాని వారి 'కమ్యూనల్' నీతి జాగృతిగల ప్రజలకర్థంగావడంలేదు.

మేము తెల్పిన ఒప్పందంలోకి రైటిస్ట్ కమ్యూనిస్ట్‌పార్టీని కట్టుబాటు చేయగలిగితే మరీమంచిది. కమ్యూనల్‌భావం ఆ పార్టీలో ఉపద్రవం కల్పించదు. కాని మైనారిటీ రక్షణకై పడే గాభరయంలో అధిక సంఖ్యాకులకు దూరమైపోతున్నది పార్టీ ఆ అంశంలో, ఇందేగాక, కార్మిక రంగంలో నిలకడగలిగిన స్థాయికి ఆ పార్టీ రాలేదు. తీవ్రమైన కోపంతో దీనికి విరుద్ధంగా తీవ్రంగా బయలుదేరితే దానిని అతివాదులు – వలుకుబడిగలవారు బలపరుస్తున్నారు. తనదర్శాలు అటువంటి పరిణామానికి దారితీయకుండా చూడుకోవడం ఆ పార్టీ కనీస జాతీయ విధ్యుక్త ధర్మం.

బొంబాయిలో, ఉదాహరణకి, కమ్యూనిస్టులతో వేగలేనివారే శివసేనను బలపరచారు. వీరంతా పవిత్రులని మేమనము. కాని వీరు తలవేపనగాయలు అనే భావం కలిగించుకోకుండా కమ్యూనిస్టులు వ్యవహరించగలరేమో వారే గమనించుకోవలసి వున్నది.

—కొరవ 6 పేజీలో



కోయంబత్తూరులోని ప్రాంతీయ పరిశోధనాకేంద్రం. ఈ కేంద్రంలో ఇటీవల ఒక మంచి పత్తిరకాన్ని సృష్టించారు. ఈ పత్తినుండి నూరోనంబరు నూలు తీయవచ్చునట; దీనిమూలంగా అరబ్ దేశాలనుండి ఇటువంటి మేలురకం పత్తిని దిగుమతి చేసికొనే అవసరం తప్పిపోతుంది. ఈపత్తి రకానికి 'సుజాత' అని శ్రావ్యమైన పేరుపెట్టారు. ఈ పరిశోధనాకేంద్రంలో ఇంకా అనేక పత్తిరకాలను సృష్టిస్తున్నారు. అంతేకాక జొన్న, మొక్కజొన్న, గోధుమ, సోయాబీన్ మున్నగు పైర్లలోకూడా అనేక కొత్త రకాలను తయారు చేస్తున్నారు.

# లోకవృత్తం

లోకసంచారి

## తాయివాన్ తప్పుకు ద్వీపాంతర వాస శిక్ష పడింది!— లోకానికొక ఉపద్రవం వచ్చిపడింది!

చైనా పెద్ద సమస్యపెద్దదైపోయింది. దానిమూలాన మనం ఆటంకాలు చేయక తప్పడంలేదు. అదట్లా వుండనీయండి. చైనా ఒకటా రెండా అని మనవాండ్లు కొట్టుక చస్తున్నారు, ఈ చిత్రం గమనించండి.

రెండు చైనా లవునాకాదా అని తర్జనభర్జన చేయకపోతే, ఒకదానిని తాయివాన్ ప్రభుత్వం అనరాదా, రెండవదానిని చైనా ప్రభుత్వమనరాదా? అన్నతర్వాత, గుర్తింపుకు యోగ్యమైన లక్షణాలు రెంటికీవుంటే రెంటినీ గుర్తించండి, లేకుంటే ఒకదానినే గుర్తించండి. మనలో కొందరికి ఒకదానిమీద, మరికొందరికి మరొకదానిమీద అభిమానా లుండవచ్చును; అంతేగాక రెండవదానిమీద ద్వేషం కూడా వుండవచ్చును. ఆ రాగద్వేషాలను మనం ప్రభుత్వాల గుర్తింపులోకి తేరాదు. అట్లయితే, మనం గుర్తించగల ప్రభుత్వాలు ఈ లోకంలో ఎన్నోవుండవు!

తాయివాన్ పాలకులు నడిగడ్డలో వున్నపుడు జాగ్రత్తగా వర్తించినుంటే, ఆ నడిగడ్డ కేవలం మావో పరం అయ్యేదే కాదు; మావో తమతో కలిసివచ్చి ఒక సంయుక్త జాతీయ ప్రభుత్వం ఏర్పరచేవాడు. ఆసియాలో వర్ధమాన సీమలుయందు ఒక కొత్తరకం ప్రభుత్వం వెలిసేది. అంతట ఆసియాలో వృద్ధికివచ్చే దేశాల అభివృద్ధిచరిత్ర మరొకరకంగా వుండేది.

తాయివాన్ తప్పుకు ద్వీపాంతరవాస శిక్షపడింది. అంతేగాక లోకానికొక ఉపద్రవం వచ్చిపడింది.

. . .

ఈ చైనా-తాయివాన్ కథ సమస్యలను ఒకరకంగా చేస్తుంటే, అవాస్తు

—కొరవ 6వ పేజీలో

మొదటినుండి ఎరువులు వాడటానికి ఇష్టపడని దలపయ్య, ఒకసారి గ్రోమోర్ వారి అదనపు లాభం సంపాదించి, ప్రతి పైరుకు గ్రోమోర్ వాడటం మొదలు పెట్టాడు.

ఎందుకో తెలుసా?

ఏటేటా పైర్లు పండించడం వలన భూమిలో వరిగే పోషక పదార్థాలు తరిగి భర్తీ చేయకపోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే భాస్వరామ్లం, సమానంగా ఎక్కువగా కలిగి వుంటంచేత పైర్లకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెఱకు, జొన్న, మిరప—అన్ని పైర్లను తప్పక వాటి ఎక్కువ పండించండి.




గ్రోమోర్ ఎరువులు గుళ్ల గుళ్లగా వుండటం వల్ల, చల్లడానికి, మొక్క మొక్కకు వేయడానికి, గొర్రుతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకూ కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది. ఇకనుంచి ఎరువు అని అడక్కండి. గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ ఎన్.పి.కె. 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0

coromandel gromor కోరమాండల్ ఫెర్టిలైజర్స్

చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం చేకూర్చుటలో పెట్టింది పేరు—

గ్రోమోర్



గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

AIYARS-CF-36 Tel

